భక్తిశ్రద్ధలతో బక్రీద్‌

మసీద్‌లు, ఈద్గాల్లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, నాయకులు



ఉజాలేషాహ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌ బలాల

ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ నియోజకవర్గాల్లో బక్రీద్‌ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు మసీదులు, ఈద్గాల వద్ద సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా పలువురు పేద ముస్లింలకు ఖుర్బానీ అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు మసీదులు, ఈద్గాల వద్ద ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

–ఎల్బీనగర్‌, మలక్‌పేట్‌ జోన్ల బృందం



సరూర్‌నగర్‌ ఈద్గా వద్ద ..



ముస్లింలతో కార్పొరేటర్‌ వెంకటేశ్వర్‌రెడ్డి



సరూర్‌నగర్‌ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

క్లుప్తంగా

వైభవంగా మండల పూజ మహోత్సవం



నాగోలు: కొత్తపేట డివిజన్‌ నాగేశ్వర్‌నగర్‌ కాలనీలో దాసాంజనేయ స్వామి ఆలయంలో శివ పంచాయతన వేద దక్షిణామూర్తి లక్ష్మీ సమేత హయగ్రీవ స్వామివారి మండల పూజ మహోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కొత్తపేట డివిజన్‌ కార్పొరేటర్‌ నాయికోటి పవన్‌కుమార్‌ ప్రత్యేక పూజలు, హోమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌ శ్రీకాంత్‌, విజయ్‌ భాస్కర్‌, రమేశ్‌, నారాయణ, నాయకులు మంచి రాజేశ్‌, రాకేశ్‌ యాదవ్‌, తోట మహేందర్‌ యాదవ్‌ పాల్గొన్నారు.

రైతు బజార్‌ల్లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌ల్లో కూరగాయల ధరల వివరాలు. టమాటా రూ.17, వంకాయ 23, బెండ 40, పచ్చిమిర్చి 35, కాకరకాయ 42, బీరకాయ 40, క్యాలీఫ్లవర్‌ 28, క్యాబేజీ 13, క్యారెట్‌ 35, దొండ 28, ఆలుగడ్డ 24, ఉల్లిగడ్డ 19, గోకరకాయ 37, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 23, అరటికాయ 10, చిక్కుడుకాయ 75, చామగడ్డ 33, మునగ 70, కందగడ్డ 45, బీట్‌రూట్‌ 23, కీర 35, బీన్స్‌ 85, క్యాప్సికమ్‌ 57. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు అమల్లో ఉంటాయి.

వార్షిక బ్రహ్మోత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ పరిధిలోని సౌభాగ్యపురం కాలనీలో గల అలివేలుమంగ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో చతుర్దశ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్‌ చంద్రశేఖర్‌, వైస్‌ ప్రెసిడెంట్‌ రమణయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్‌ రెడ్డి, కోశాధికారి మూర్తి, సౌభాగ్యపురం కాలనీ సెక్రటరీ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌ అరుణ

సైదాబాద్‌: సైదాబాద్‌ జీఏ–1 కాలనీలోని పద్మావతీ కమ్యూనిటీ హాల్‌ వద్ద రూ. 16 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సైదాబాద్‌ కార్పొరేటర్‌ కొత్తకాపు అరుణ జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పలు కాలనీలు, బస్తీల్లో తాగునీరు, డ్రైనేజీ పైప్‌లైన్‌ పనులు జరుగుతున్నాయని ఆయా ప్రాంతాలలో పనులు పూర్తయిన వెంటనే అక్కడ కూడా నూతన రహదారులు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వర్క్‌ ఇన్‌స్పెక్టర్‌ రాజ్‌కుమార్‌, కాలనీవాసులు రామకృష్ణ, రమేష్‌, ఆనంద్‌, జగన్‌, సుధీర్‌ పాల్గొన్నారు.

ఓల్డ్‌మలక్‌పేటలో వర్క్‌షాపు



చాదర్‌ఘాట్‌: 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం కార్యక్రమాల సందర్భంగా ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్‌కాలనీ సాయిబాబా టెంపుల్‌లో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. డివిజన్‌ బీజేపీ అధ్యక్షుడు సతీశ్‌ సింగ్‌, హరిగౌడ్‌, నరసింహ, గజానంద్‌, రాం కోటేశ్వరరావు, చౌకి రాజు పాల్గొన్నారు.

ఉద్యోగులకు రెండో డీఏనూ వెంటనే చెల్లించాలి

చాదర్‌ఘాట్‌: రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి డీఏ చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం రెండో డీఏ కూడా వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఇంటిగ్రేటెడ్‌ రెసిడెన్షియల్‌ లెక్చరర్స్‌, ప్రిన్సిపాల్స్‌, టీచర్స్‌ అసోషియేషన్‌ అధ్యక్షుడు డాక్టర్‌ పి.సుధీర్‌ కోరారు. మలక్‌పేటలో శనివారం ఆయన మాట్లాడుతూ.. క్యాబినెట్‌ సమావేశంలో గురుకులాల్లో పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రస్తావన రాకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా హెల్త్‌ కార్డులు ఇవ్వాలని, అన్ని గురుకులాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి ఒకటే డైరెక్టరేట్‌ ఏర్పాటు చేయాలని కోరారు.

ఆలయ కమిటీ చైర్మన్‌గా ఈదులకంటి ఎన్నిక



ఆలయ కమిటీ చైర్మన్‌ సత్యనారాయణ రెడ్డితో పాలక మండలి సభ్యులు, ఈఓ లావణ్య

చంపాపేట: కర్మన్‌ఘాట్‌ శ్రీధ్యానాంజనేయ స్వామివారి ఆలయ ప్రాంగణంలో ఈఓ లావణ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఆలయ పాలక మండలి సభ్యుల సమావేశంలో జిల్లా ఎండోమెంట్‌ సహాయ కమిషనర్‌ చంద్రశేఖర్‌ సమక్షంలో ఈదులకంటి సత్యనారాయణ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎండోమెంట్‌ శాఖ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌ మధుయాష్కీగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అర్చకులు సత్యనారాయణరెడ్డిని వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులుగా దిండు ప్రవీణ్‌గౌడ్‌, తోకటి కిరణ్‌ కుమార్‌, సింగం శెట్టి శ్రీనివాస్‌, జనుంపల్లి విష్ణువర్ధన్‌ రెడ్డి, నారాయణ దుర్గారెడ్డి, కుకునూరి గోపాల్‌రెడ్డి, పూల నాగరాజు, కె. కవిత, ఓరుగంటి నరేశ్‌, కొంద్ర సంతోష్‌ కుమార్‌, బండిగారి శ్రీనివాస్‌గౌడ్‌, అనుముల రవీందర్‌రెడ్డి, అంబా ప్రసాద్‌ పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు పూర్వ విద్యార్థుల విరాళం



బుక్స్‌, హెడ్‌ సెట్స్‌ అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ చిత్రలే అవుట్‌ కాలనీలోని అనాథ విద్యార్థి గృహంలోని స్టూడెంట్లకు చైతన్యపురిలోని చైతన్య పాఠశాల 1988 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. వారి గురువు సీతారాములు సమక్షంలో రూ.63 వేల విలువైన బుక్స్‌, కంప్యూటర్ల హెడ్‌ సెట్స్‌ను శనివారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా బ్యాచ్‌ ప్రతినిధి అనిల్‌ కుమార్‌ మాట్లాడుతూ.. 120 మందికి చేయూత నివ్వాలనే సంకల్పంతో ముందుకు వచ్చామన్నారు. భవిష్యత్తులో వారి చదువులు, ఉద్యోగాలకు కూడా సహాయ సహకారాలు అందిస్తామని మరొక బ్యాచ్‌ ప్రతినిధి శ్రీ కృష్ణ పేర్కొన్నారు. అనంతరం 120 మంది విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్‌, శంకర్‌, రాజేశ్వర్‌ రెడ్డి, మారుతీ ప్రసాద్‌, సతీశ్‌, సంధ్య, కల్పన, శ్రీదేవి, జ్యోతి, అనిత పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



రామంతాపూర్‌ : పద్మశాలి సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం స్థానిక మార్కండేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శిరీషాల విజయప్రకాష్‌, కోశాధికారిగా కొంగరి బాలచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా స్వామి, యాదగిరి, ఏలే రమేష్‌, జాయింట్‌ సెక్రటరీలుగా శేఖర్‌ గజం మురళీ, ఆర్గనైజింగ్‌ సెక్రటరీలుగా వేణు, నరసింహులు, సహాయ కోశాధికారిగా మురళీ, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌గా నారాయణదాసు, సురేష్‌, సలహాదారులుగా రామ్‌నర్సయ్య, రవీందర్‌, వెంకటయ్య, రాములు, యాదగిరి, చిక్క సత్యనారాయణ తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీని ఎలక్షన్‌ అధికారి అడ్వకేట్‌ మాచర్ల రంగయ్య సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. తిరందాసు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు చేప ప్రసాదం పంపిణీ

అబిడ్స్‌: చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం ఎగ్జిబిషన్‌ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుంది. నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్‌ మెట్టు సాయికుమార్‌తో కలిసి చేపప్రసాదం పంపిణీ ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నారు. పోలీస్‌, జీహెచ్‌ఎంసీ, ఆర్‌ అండ్‌బీ, విద్యుత్‌, మత్స్యశాఖ, రెవెన్యూ, ఆర్టీసీ వాటర్‌బోర్డు, ఇతర పలు శాఖల అధికారులు తమ తమ ఏర్పాట్లు చేపట్టారు.

42 కౌంటర్లలో చేప ప్రసాదం..

42 కౌంటర్ల ద్వారా చేప ప్రసాదం పంపిణీ చేపడుతున్నట్లు ఫిషర్‌మెన్‌ కమిటీ చైర్మన్‌ మెట్టు సాయికుమార్‌ తెలిపారు. శనివారం ఎగ్జిబిషన్‌ గ్రౌండ్‌లో బత్తిని కుటుంబీకులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..1.50 లక్షల చేప పిల్లలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అదేవిధంగా ఆస్తమా రోగుల సౌకర్యార్థం వాటర్‌బోర్డు ఆధ్వర్యంలో 5 లక్షల తాగునీటి వాటర్‌ ప్యాకెట్లను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. 13 క్యూ లైన్లలో ఆస్తమా రోగులు వెళ్లే విధంగా బారికేడ్లు నిర్మించినట్లు ఆయన వివరించారు.

డీసీపీ పర్యవేక్షణ..

శనివారం రాత్రి సెంట్రల్‌ జోన్‌ డీసీపీ శిల్పవల్లి, అడిషనల్‌ డీసీపీ ఆనంద్‌ చేప ప్రసాదం పంపిణీ బందోబస్తును పర్యవేక్షించారు. ఎగ్జిబిషన్‌ గ్రౌండ్స్‌ లోపల పోలీస్‌ కంట్రోల్‌ రూమ్‌ ఏర్పాటు చేసి సీసీ కెమెరాల ద్వారా ఏర్పాట్ల పరిస్థితులను సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దాదాపు 800 మంది పోలీసులతో ఎగ్జిబిషన్‌ గ్రౌండ్స్‌ నలుమూలలా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

రోడ్డు వెంటే చెత్త..!



చాదర్‌ఘాట్‌: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌ రేస్‌కోర్స్‌ ముందు చెత్తకుప్పలతో ఆ ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోంది. అయినా శానిటేషన్‌ సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే చెత్తను తొలగించి రోగాల బారిన పడకుండా చూడాలని వారు కోరుతున్నారు.

కొనసాగుతున్న పూజలు



చాదర్‌ఘాట్‌: మలక్‌పేట మహబూబ్‌ మాన్షన్‌ మార్కెట్‌లో గరుడ అభయ ఆంజనేయస్వామి లక్ష్మీగణపతి సహిత భవానీ శంకర సహిత నవగ్రహ నాగదేవత ఆలయంలో పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్‌, తెలంగాణ చాంబర్‌ ఆఫ్‌ అగ్రిట్రేడర్స్‌ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ మాట్లాడుతూ... ఆదివారం మహా కుంభాభిషేకం తదితర ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బట్కిరి వివేకానంద్‌, దుగ్గు జగదీశ్‌, మాదారం కృష్ణ, గంగా బాలజీ, విశ్వం, శ్రీకాంత్‌, అనిల్‌కుమార్‌, ఆంజనేయులు పాల్గొన్నారు.

అన్ని మతాలను గౌరవించాలి

హస్తినాపురం: ప్రతిఒక్కరూ అన్ని మతాలను గౌరవించాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యుడు, సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్‌ అజీజ్‌ పాషా అన్నారు. శనివారం బక్రీద్‌ పండుగను పురస్కరించుకుని నందనవనంకాలనీ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో కులమతాలకతీతంగా దళిత, గిరిజన, బలహీన వర్గాల మైనార్టీ ప్రజలు నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో మీర్‌పేట మాజీ సర్పంచ్‌, మాజీ ఎంపీటీసీ ఐఎస్‌సీయూఎఫ్‌ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌.గోపాల్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా

సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పేదలకు వరం



ఉప్పల్‌: సీఎం రిలీఫ్‌ ఫండ్‌ పేదలకు వరమని, చిలుకానగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ బన్నాల గీత ప్రవీణ్‌ముదిరాజ్‌ అన్నారు. చిలుకానగర్‌ డివిజన్‌కు చెందిన కొల్లూరి సమ్మమ్మ లంగ్స్‌ వ్యాధితో ఆసుపత్రిలో చేరింది. ఆమె ఆర్థిక పరిస్థితిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి, సీఎం రిలీఫ్‌ ఫండ్‌ అందేలా కృషి చేసినట్లు కార్పొరేటర్‌ తెలిపారు. నియోజకవర్గంలో పేదలకు ఎలాంటి ఇబ్బంది కలిగినా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించినట్లు సమాచారం. బీఆర్‌ఎస్‌ నేత బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్‌, కొండల్‌రెడ్డి, జగన్‌, శ్రీనివాస్‌, బాలకృష్ణగౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్‌ ఆవిర్భావ దినోత్సవంపై సమీక్ష



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్‌ నేతలు

మల్లాపూర్‌: నాచారం బహుజన సాహిత్య అకాడమీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్‌, అనుబంధ సంఘాల జిల్లా అత్యవసర సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్‌ జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్‌మాదిగ హాజరై మాట్లాడారు. జూలై 7న జరిగే ఎమ్మార్పీఎస్‌ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో కమిటీలను వేయాలన్నా రు. మందకృష్ణ తన జీవితాన్ని సమాజం కోసం అంకితం చేశారని, ప్రతి సంక్షేమ పథకంలో ఆయన పోరాటం ఉందని, ఆయనకు పద్మశ్రీ రావడం సంతోషకరమన్నారు. జాతీయ కళామండలి అధ్యక్షుడు వై.ఆశోక్‌మాదిగ, జాతీయ నాయకులు రాంచందర్‌, సీనియర్‌ నేతలు అంజి, కేశవ్‌, మహిళా అధ్యక్షురాలు సలోమి, శివ, స్వామి శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

11న జ్యేష్ఠాభిషేక మహోత్సవం

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌ అష్టలక్ష్మీ ఆలయంలో ఈనెల 11 న జ్యేష్ఠమాస జ్యేష్ఠ పౌర్ణమి జ్యేష్ఠానక్షత్రముక్త సందర్భంగా జ్యేష్ఠాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం ఆలయంలో శ్రీ సూక్త హవనం, భూసమేత మన్నారాయణ స్వామివారికి అభిషేకం, ఉత్తమోత్తము అభిషేకం, 473 రాగి కలశముతో జ్యేష్ఠాభిషేక మహోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. జ్యేష్ఠా నక్షత్రంలో జన్మించినవారు, ఇంటికి జ్యేష్ఠులైన స్త్రీ, పురుషులు ఎవరైన ఈ అభిషేకం చేసుకుంటే సకల గ్రహదోషాలు తొలగి సకల శుభములు కలుగుతాయని వారు తెలిపారు.

బాలుడి అదృశ్యం



నాగోలు: ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలుడు అదృశ్యమైన ఘటన నాగోలు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోలు డివిజన్‌ పరిధిలోని జైపురికాలనీ నివాసం ఉండే గౌరిగె ఐలమ్మ సోదరుడు ఆగమయ్య కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అనంతరం అతని భార్య కుమారుడు మల్లేశ్‌ను ఐలమ్మ దగ్గర వదిలేసి వెళ్లింది. మల్లేశ్‌ (11) నాగోలు ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. ఈనెల 5 న మల్లేశ్‌ ఇంట్లో నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో చుట్టుపక్కల ఇతర ప్రాంతాల్లో వెతికిన ప్రయోజనం లేకపోవడంతో శనివారం నాగోలు పోలీస్‌ స్టేషన్‌లో ఐలమ్మ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌ఎన్‌డీపీ పనుల జాప్యంతో ఇబ్బందులు

చైతన్యపురి: ఎస్‌ఎన్‌డీపీ పనుల్లో జాప్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గడ్డిఅన్నారం కార్పొరేటర్‌ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని గడ్డిఅన్నారం, కమలానగర్‌, పీఅండ్‌టీ కాలనీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరూర్‌నగర్‌ చెరువు లోతట్టు కాలనీలు వర్షాకాలంలో ముంపునకు గురవుతున్నాయన్నారు. పనులు త్వరగా పూర్తి చేస్తే ముంపు సమస్య తప్పుతుందన్నారు.

బాలిక విషయంలో ఘర్షణ

ఒకరి హత్య

చాదర్‌ఘాట్‌: బాలిక విషయంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన ఘటన చాదర్‌ఘాట్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. అక్బర్‌బాగ్‌ డివిజన్‌ జడ్జెస్‌ కాలనీకి చెందిన కుర్దుస్‌ (30) డబీర్‌పురాకు చెందిన ఇర్షాద్‌ అలీ (25) ఇరువురి మధ్య మైనర్‌ బాలిక విషయంలో ఘర్షణ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఇర్షాద్‌అలీ, కుర్దుస్‌పై కత్తితో ఛాతిపై పొడిచి హత్య చేశాడు. సమాచారం అందుకున్న చాదర్‌ఘాట్‌ పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మ్యాన్‌హోళ్లు ఛిద్రం..!

- పగిలిన మూతలు
- పొంచి ఉన్న ప్రమాదం
- పట్టించుకోని అధికారులు



ఎన్కేడినగర్‌కాలనీలో పగిలిన మ్యాన్‌హోల్‌ మూత

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. వాటి మూతలు నాసిరకంగా ఉండడంతో చిన్న చిన్న వాహనాలు వాటిపై నుంచి వెళ్తుండడంతో పగిలిపోతున్నాయి. అయినా మూతలు మార్చడంలో జలమండలి అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని జలమండలి అధికారులు పగిలిన మ్యాన్‌హోళ్ల మూతలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని వాహనదారులు, కాలనీలవాసులు కోరుతున్నారు.

– ఎల్‌బీనగర్‌



ఎల్‌బీనగర్‌లో ..



బీఎన్‌రెడ్డినగర్‌లో ..